శ్రీ గయోపాఖ్యానము

శ్రీ

గయోపాఖ్యానము



అను నగ్రంథము

విశాఖపట్టణజిల్లా అనకాపల్లివాసుండగు

బి. బాలాజీదాసునిచే

హరిదాసుల కుపచరించునటుల వ్రాయబడినది.

ప్రకటనకర్త.

బి. అమ్మన్న

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
బి. కే. స్వామిచే
ముద్రింపబడినది.

తొమ్మిదవ కూర్పు: 500 ప్రతులు.

Revised

1920

Price 0-8-0. వెల. రూ 0-8-0.

పాలిశెట్టి రామయ్యగారిచే ప్రకటించబడిన

శ్రీ కన్యకామ్మవారి పాటలు.

యీ గ్రంథమునందు, మన వైశ్యుల ౧౦౨ గోత్రములయొక్క నామములున్ను, ఇంటిగోత్రములయొక్క నామములున్ను, ఆయా గోత్రముల ప్రవర, ఋషి, వర్ణనీయమగు వృక్షములు, తటాకము, తపస్థానము, జపసంఖ్య, క్షేత్రసంఖ్య, దీపసంఖ్య, యిష్టదేవత, దానము, మొదలగు యావత్తు వివరములున్ను విశదముగాగలవు. వివాహసమయములందు ఇంటిగోత్రముల వగైరా విచారించుకొనుటకు యిది ముఖ్యముగా నుండదగిన గ్రంథము.

మరియు శ్రీ కన్యకామ్మవారి ఆలయములందును, పీఠములయందును, వివాహసమయములయందు గృహములలో కన్యకామ్మవారి పూజ జేయునపుడున్ను, చదువుకొనుటకుదగిన ౧౦౨ గోత్రములయొక్క లాలిపాటయున్ను అమ్మవారిపుట్టుక లాలిపాటయున్ను, ఆరగింపుపాటలు, జోలపాటలు, లాలిపాటలు. మంగళహారతులు, అమ్మవారి దండకము మొదలగు పాటలు యిదివరకు అచ్చుబడకపోవుటచే యిప్పుడు మేము నూతనముగా అచ్చువేయించినాము. గనుక యీగ్రంథము వైశ్యులందరికిని ముఖ్యముగా నుండదగిన గ్రంథము. గావున వైశ్యులందరును యీగ్రంథమును తప్పకకొని వృద్ధిచేయు గలందులకు కోరుచున్నాము. వెల పోష్టుఖర్చులుగాక రు. 0-6-0 మాత్రమే.

రత్నమాలి తలనూనె.

ఇది తలకు రాచిన ఘుమఘుమలాడు సువాసనతో మనస్సునకు సంతోషమును కలుగజేయును. వెంట్రుకలు బాగా పెరుగును. ఇది అనేకమందిగొప్పవారిచే వాడబడు చున్నది. కండ్లకు మెదడుకు చలువజేయును.

వెల బుడ్డి 1కి రు. 1-0-0 మాత్రమే.

జగన్మోహిని హెరాయల్.

రు. 0-12-0



గయోపాఖ్యానము



అను నీగ్రంథము

విశాఖపట్టణజిల్లా, అనకాపల్లివాసుండగు

బీ. బాలాజీదాసునిచే

హరిదాసుల కుపచరించునటుల వ్రాయబడినది.

ప్రకటనకర్త.

బీ. అమ్మన్న

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బీ. కే. స్వామిచే

ముద్రింపబడినది.

తొమ్మిదవ కూర్పు: 500 ప్రతులు.

Revised

1920

Price 0-8-0. వెల. రూ 0-8-0.

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి టీ. బాలాజీ దాసు అండు కో అని వ్రాసిన వచ్చును.

1	కుశలవ విజయం	రు. 0-8-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక పురూరవ	0 8-0
5	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాకరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కర్ణానందదాయిని పద్యములు	0-6-0
14	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2 భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సాంఖ్యాన అబ్బాయిగారి విరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	
20	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0

ఇందు వచ్చువారలు.

1 గయుడు—మణిభద్రుని కొడుకు
2 పుష్పదంతుడు—గయుని మంత్రి
3 ధర్మభీమార్జున నకులసహదేవులు — పాండు నందనలు
4 దుర్యోధనుడు—కౌరవులకు రాజు
5 శకుని—దుర్యోధనుని మేనమామ
6 నారదుడు
7 బలరామకృష్ణులు—దేవకీసుతులు
8 సాత్యకి—కృష్ణుని తమ్ముడు
9 అక్రూరుడు—ఒక యాదవుడు
10 అభిమన్యుడు — అర్జునుని కొడుకు
11 శంకరుడు—పార్వతిభర్త
12 చిత్రరేఖ—గయుని భార్య
13 సుభద్ర—అర్జునుని భార్య కృష్ణుని చెల్లెలు
14 రుక్మిణి—కృష్ణుని భార్య



శ్రీ ర స్తు.

గ యో పా ఖ్యా న ము.

చ. ఎవఁడు స్వయంభువుండు స్థిరుఁడెవ్వఁడు సృష్టికిమూలమైనవాఁ
డెవఁడు సమస్తభూతముల నేలుచు నంతట నిండియున్నవాఁ
డెవఁడు నిరామయుండు పరుఁడెవ్వఁడు సత్త్వగుణస్వరూపుఁడై
యెవఁడు వెలుంగు నట్టిజగదేకప్రభు న్భజియింతు నెమ్మదిన్॥

—♦ గురు ప్రార్థన ♦—

క. తెనఁగునాంధ్రభాషఁ గఱపిన । నగవఁ పాఠవ్యాదుకుల సుధావార్థివిధుం
డగు వెంకటస్వామి మదీయగురుని పాదిలోఁ దలంతు ననవరతంబున్.

—♦ క వి వం శా వ ళి ♦—

సీ. ఫలసస్యవృద్ధిసద్వ్యాపారములచేత, మునునక్కపల్లిగ్రామనిలయుండ
గురుభరద్వాజన గోత్రప్రపావన, ప్రభుకులక్ష్మణదాస పౌత్రకుండ
రహిమీర కేశవరామాఖ్యునకుగన్న, మాంబకు నేద్వితీయాత్మజుండ
విశ్రుతగానప్రవీణుఁడౌ బాలాప్ర, సాదుగారికి నే సహోదరుండ

గీ॥ శైలజాహృదయాబ్జ భాస్కరకటాక్ష
వీక్షణప్రాప్తగాన కవిత్వయుతుఁడ
శ్రీరమేశకథాబోధనా రతుండ
నరయ బాలాజిదాస నామాంకితుండ॥

ఓసోదరులారా !

సమస్తజీవులలో నరజన్మ ముత్తమమని యెల్లవారికిం దెల్లమె కదా. అందు ధర్మవర్తనులు దీనసంరక్షకులు సుజనవిధేయులు దైవపదానురక్తు లిహపరసౌఖ్యములంది యశోధనులై ప్రకాశింతురను విషయము జగద్విదితము గాన ధర్మమార్గానురక్తులై ప్రాణత్యాగమునకైన సమ్మతించి గయుని రక్షించిన పాండవేయుల ప్రభావము నీ గ్రంథమువలన తెలిసికొని వ్యవహరింతురని నమ్ముచున్నాడను.

వ. నెచ్చెలులారా ! మణిపురాభివర్ణన మించుక వినుండు.

సీ. వ్రతమహాత్మ్యము పతివ్రతమహాత్మ్యమ్ముగా, యూగిత ర్యాతి నేయూరనైన । వనసౌఖ్యమన్న జీవనసౌఖ్యమన్న నా, యూరుత ర్యాతి నే యూరనైన । పతులపాత్రగయా దంపతులపాత్రయ నా, యూరుగ ర్యాతి నేయూరనైన । వర్ణాతిశయము సువర్ణాతిశయములా, యూగిత ర్యాతి నేయూరనైన।

గీ. చెప్పనగునేని మున్నుగా జెప్పరాదు
కనులగన నెంతకును దృష్టిగలుగఁబోదు
మహితవిభవమ్ము ఘనసౌధమంజులమ్ము
మణిగణాపణముల కిమ్ము మణిపురమ్ము॥

వ. సకలసౌఖ్యదాయకమగు మణిపురమ్మును గంధర్వసార్వభౌముండగు మణిభద్రుని తనయుండగు గయుండు చిత్రరేఖాన్వితుండై పాలింపుచుండె నీతం డెట్టివాఁడన,

సీ. న్యాయబుద్ధిని చర్యనుపు ఛాయాదేవి, చంటివాఁ డీతనివంటివాడు
ఆగ్యులయెడల నైదారింటగల వేల్పు, కుంటివాఁ డీతనివంటివాడు
గురుదానశీలుఁడౌ కుంతికానుపున దొ, ల్లింటివాఁ డీతనివంటివాడు
చక్కదనాన బెంపెక్కిన చక్కెర, వింటివాఁ డీతనివంటివాడు

గీ. విపులతేజోజితాబ్జిని ప్రియుడు గయుడు
సజ్జనస్తుత్య సుగుణసంచయుడు గయుడు
ఘనసుధారస మధురవాఙ్మయుడు గయుడు
శౌరిపదయుగహృత్కుశేశయుడు గయుడు॥

వ. ఇతనిభార్య చిత్రరేఖ వర్తనం బెట్టిదనిన.

కీరవాణి—రూపకము.

దానిగుణము చక్కదనము । తరమా యెన్న నేర్తునా॥ పల॥ దాని॥
దానితలపు దానినేలు । వానిబూరదమునకు గాని॥ అను॥ దాని॥
అన్ను మిన్న యవయవంబు । లందమునకు దగినట్టుల
మున్ను నే నగవెంత తెలుపా । యుగ్రఫణికులాధిపుఁడు
కన్నులపాలు గానియాలి । చెప్ప గలిగినవాడెవ్వడు
యున్నదినేగో వనుటకు । యూహింపగ నలవియే యుల॥ దాని॥
జంటికి తోఁ జూలె వలుకుఁ । మాటదగిన పలుకులు
తుంటవిల్తుచే కటారి । వాడిదీ మెలుకువకాండ్ర
అంటియు నంటక దాసుర । లప్పుల నుండు తెలుగున
గటక సంసారంబును । గడుపును గాలాంజితుగ॥ దాని॥

వ. ఇట్టి భార్యంగూడి యనుకూలంబున దినములు గడుపుచు.

గయు—సుపుత్రీ! పుష్పదంతా! సత్యలోకంబునకు జని పద్మాసనుని దర్శింపవేడుక జనియించినది గాన నే వచ్చునంతవరకు రాజ్యమును జక్కగఁ జూడుము.

పుష్ప—దేవా! మహాప్రసాదము (అంత నారదుడు ద్వారకకు జనియె)

వసు—నారదమునీంద్రా! భవద్దర్శనంబున బావను డైతి. వింతలున్న సెలవొసంగుడు.

నార—వాసుదేవా! తనకన్న వేదాంతులుండరను దురతిశయము గయునకున్నచేత గానివారిలో మొదటివారు పాండవులుగాని

మీ సహాయమున ప్రకాశింపుచున్నారని మా రభిమానము గౌర వ్యులకు గల దదియెంతవరకు? జనా జగన్నాథుండనగు నీవు గొలుగు నాకుం గల సందియము నివారణ మొప్పగునో యని చింతింపుచుంటి.

వాసు—(నవ్వుచు) మునీంద్రా! నాకును వింతగానున్నది. గాని మీకుం గల సందియము నివారణకాఁగలసమయము నాలోచించెద.

నార—వాసుదేవా! మంచిది నేఁజెప్పెద (వ్యక్తిమించె నంత)

సీ॥ ఇలగలజగముపేద లెవరైన దివ్వెగ నెన్నిరేయు, జారచోరు లెవని దూరుచుంద్రొ
నెలకొక్కమారెవ్వఁ డదె కనిపించుచుండగ, నెవ్వనిఁ గోరుచుఁ జూచువేణఁ గుంద్రొ
ఎవ్వానిలోఁ సారె పొల్లు వెల్గుచుండెను, కవితాంతి నెవ్వాని నుతియించుచుంద్రొ
కన్యలు స్త్రీముఖములను కెవనితో పోల్చుచుంద్రొ, గనుజు లెవ్వాని చం
దమామ యందురో ।
గీ॥ సురక లెవ్వనిగని పిల్ల దెరచియుంద్రొ
తమ్ము లెవ్వనిగనుగొని తలలువంచు
నవనిగనుగొని నెలరాలు భువి స్రవించు
నట్టి చంద్రుఁడు గనుపట్టు నెక్కు॥

వాసు—తమ్ముఁడా! సాత్యకీ! యమునానదీజలస్నానమాచరింప వేడుక జనియించినది గాని సూర్యుం డుదయాద్రికి రాకమున్నె మన వారి నందరిని ప్రయాణము సేయుము.

సాత్య—అన్నయ్యా! చిత్తమట్లుగావింతు (బలరామాదులతో శ్రీకృష్ణుండు యమునానదిని సమీపించె.)

వాసు—(కేలంజూపుచు) విదర్భరాజతనయా! రుక్మిణీ!
చ. తఱుచుగ చిల్లవాయువుల తాకుడుచేత జలింపుచున్న భా
సురలహరీచయంబుపయి సొంపుగనీదెడి రాజహంసలం

దాకిని బిల్చుమాష్ట నిరుత్తెట్టు భాగాలుగట్టియూగు సు
దరిధరణీజసంతతి ననాంతిమేగచు గృహకుమద్ర్యాలం
దరకు సుఖాంగాసంగు యమునానది జూసుమిదే విలాసినీ॥

రుక్మి—ప్రాణేశా! యీనాటిసదర్శనంబున నే భాగ్యవంతురాలనైతి. (అంతే)

సీ॥ తొలిదెస నాతి బంధువులెల్ల నేచి చే, బట్టెఁ గుంకుమబరిణెయనగ
ఉదయాచలుఁ డెనుఁ బెనుఁగు సూపించి, కేలఁబూనిన కెంపు కలశమనగ
దేవనాథుఁడు పార్శ్వంభ తెలివొందిరి నొసఁ, బూజించు దాసి పుష్పవనగ
దివ్యాంగనల్ దిగ్నాగ ప్రాగ్దిశాంగన కిసుము, ద్వారము జేయు నారంగి తిలముసగ

తే॥ ధరణి కెల్ల ప్రాణముఁ బుట్టించు తిమిరహారి
భువనముల బ్రీతి నేలుచున్న పినమూరి
జీవకోటిని లయముఁ జేసేటి త్రిశూలి
యనఁగ మూర్తిత్రయమునఁ దనరు సంశుమాలి॥

వ॥ అంత శ్రీకృష్ణబలరామాదులు జలస్నానమొనరించి సూ
ర్యాభిముఖులై దోసిట జలం బునిచుకొని

సీ॥ నిలరూపమున దోషనికరం బులరించి, యోషధులను బెంచుతు వో దినేశ
అల తిమిరగ్రోతి వనాలపువ్వులనుంచి, యాదరించెదవయ్య యో
దినేశ। నిమ్నోలదయ జూచి నిగజన్య నలగాచి, మోదంబు జరింతు
వో దినేశ। అప్పాలన్నియుగా యద్భాగ్యతిని జేసి, యొకగివాన గురిపిం
తువో దినేశ।

గీ॥ మానుమానుతలదాల్చిన ప్రౌఢవీవు
తెలవగా సర్వలోక బాంధవుడవీవు
కాలనిర్ణయము దెల్పు ఘనుడవీవు
భక్తినినుగొల్చునరుల కాపడవె రావు॥

(అంత గగనంబునుండి గయుని నిష్ఠీవనము వాసుదేవుని దోసిటబడు)

వాసు— అన్నయ్యా! నాదోసిట నిపుడొక గగనంబునుండి నిష్ఠీవనము విడిచినందున వ్రతభంగమైనది.

బల— (క్రోధముతో) తమ్ముఁడా! ఆదురాత్ముఁ డెవ్వఁడై యుండును.

వాసు— (పైకిజూచి) అన్నయ్యా! గంధర్వసార్వభౌముఁడగు గయుఁడు. (తనలో) గయుని శిక్షచేసినగాని నవ్రత సాధగాదు. అయినను నీమూలంబున నన్నని సందేహము నివారణసేయవలయు (వనికపట నటన నచే)

వాసు— అన్నయ్యా! నావ్రతభంగ మొనర్చిన

గీ॥ తులువ గయుఁడను నెవ్వఁడో యుమిసెను
చక్రమున వానిఁబొలియింతు; జంపకున్న
నన్నుఁగన్న తల్లినిఁబట్టి నరికినట్లు
రేబవల్ సూకరంబై చరించినట్లు॥

బల— తమ్ముఁడా! శ్రీకృష్ణ! కరుణాళుఁడవై సిపాగాశ్శీలుని పిడిచినను మదీయ ముసలంబున వానితల నేయి తునకలగునట్లు జేసెద.

వాసు— అన్నయ్యా, బలభద్ర! తమ్ముఁడా! సాత్యకి!

చ॥ జలజహితాబ్జజేశ్వర సుమసాయక షణ్ముఖపద్మసంభవా
నల నగనందనాధిప వినాయక వజ్రి కుబేర గంధవా
హులు సదయాత్ములై యల గయుం రణభూమిని గావవచ్చిన
న్నలు గయు మత్సుదర్శనమున స్వర్గము ర్పకియున్న జక్రినే॥

సాత్య— (మానంబున) సర్వజ్ఞుఁడగు మాయన్న నిరపరాధిపై నల్గెఁ. గా
రణం బేమియో తెలియరా దీతని మాయ లెవ్వ రెఱుంగుదురు?
(అని యిండ్లకు జనిరి).

పుష్ప— గయమహారాజా, సత్యలోకంబునకు బోయితిమి కదా?

పద్మాసనుండేమనిమె?

గయు—　　　ధన్యాసి—ఆదితాళము.

1 ఎంతో ధన్యుడనైతి పుష్పకాంతా! వినుత శ్రీమంత సుస్వాంతా॥ఎం॥
2 అతను, లేనిమోదంబున కమలాసను పదచ్ఛాయ గాంచి వచ్చె॥ఎం॥
3 నిగమవేదలక్షింపగ ధనముగ । జనులు మునులు గొనుటకునై మనమున
చరితాత్ముల శిక్షింపగ బలముగ । వరభూలా సుతుండా నా కగునా ॥ఎం॥

పుష్ప—దేవా! మీరానతిచ్చినది విని మిగుల సంతసించితిని.

గయు—సుందరీ చిత్రరేఖ! పుష్పమంజరీవల్లి నన్నుగిలకేయు నిదెమ్మొ
గమ్ము విన్నబోవుటకు కారణమేమి?

చిత్ర—ప్రాణేశ్వరా!

ఝంఝూటి—ఆదితాళము.

1 ఏమికారణమో కాని । యెరుక నాకు ప్రాణనాథ ॥యే॥
2 కోమలదేహా! నాకుడికన్ను అదరుచున్నదది ॥యే॥
3 సుందరాంగా! బ్రహ్మపదార! వినమ్మెచ్చించి వరము
లందివచ్చినందుకు సుఖ । మ్మనుకుంటి ప్రాణనాథ ॥యే॥
4 ముందేమిజరుగనోయని । డెందమల్లాడుచున్నదే
మందు బాలాజీదయా ఘన । యందెటులున్నదో ప్రాణనాథా ॥యే॥

గయు—సుందరి! ఇంతమాత్రమునకే చింతిపవలెనా?

నార—గయుడా! నీవుగణించుకొందరాని వేదాంతివగుట మరణభయము
లేదుగాని సత్యలోకమునుండి వచ్చుచున్నంత యమునానదీ
తటంబున సూర్యునకర్ఘ్యమిచ్చుచున్న వాసుదేవుని యంజలి
పుటంబున నీనిష్ఠీవనముబడ నతండగ్గిచక్రమ్మున నిన్వధియిం
తునని ప్రతినగావించెను.

గయు—(నేలంబడి) హా దైవమా! యెట్టివార్త వింటిని. మహేంద్రా వాసుదేవుండు తెలియక తమ్మునిగ్రహింతునని తలంచెనుగదా? మహాత్మా! ఈవిపత్తు తొలగుమార్గమూహించి యానతిమ్ము.

నార—గయుడా! వాసుదేవుని కోపాగ్నిత్రము దక్కునుంటా. నాని నాశ్రయించిన నీకనుకూలముగానని తలంతును. పిమ్మట నీప్రాప్త మెట్లున్నదో యెవరెరుంగుదురు? (అనిచనును)

చిత్ర—(నేలంబడి)

ముఖారి—త్రిపుట.

1 ఏమిసేయుదునింక - యెవ్వరు నావారికి దిక్కే
2 శ్యామలాంగుడు నాపతిని - జంపబ్రతిజ్ఞగావించెనట ॥యే॥
3 ఎన్నడయిన శాపకృత్యముల నెరుగని తనభక్తునిపై
వెన్నుండింతపంతమూనుటకు విధిగాదె చింతగాదె కటకటా ॥యే॥
దాసజనాలాజీవరనుండె - ధర్మవిరుద్ధముగ నడచిన
ద్రోసమునకు నెఱతు కెభగవద్దాసునైన నాకసివాస్తులైన ॥యే॥

చిత్ర—నాథా! మీప్రాణముల గాచికొను టెట్లు? యోచన జేతుము.

గయు—సాధ్వీమణీ! ఏయోచనగానరాదు.

పీలూ - ఆది.

1 చిత్ర—ప్రాణనాథ మనము దాగియుందము ॥ప్రా॥
వేణుగోపాలుడు మనవీధికి రాలేడు ॥ప్రా॥
2 గయు—కాంతామణి నీకెంతటి వెఱ్ఱి
అంతరిక్ష మతనియెఱుగుదన్నుకాద ॥కాం॥
3 చిత్ర—మహాబలుడని మానవులు గంథ
వహునిబిల్తురు వానిపాలికేగి ॥ప్రా॥

4 గయ—అల్లగాలి వేల్పు । నల్లని వానికి
బిల్లడౌ నతని । చెల్లెలి కుమారుడు ॥కాం॥

5 చిత్ర—పావకుండు సర్వ । భక్షకుండటారు
కోవిదులందరును । కావున వానిదరి ॥ప్రా॥

6 గయ—చాలదో! వినవె । సప్తజిహ్వుడు ర
మానాయకుని । మనుమడౌ నుఅదియటా ॥కాం॥

పుష్ప—కటకటా యెట్టి యాపద సంభవించినది.

సీ. అరయుసమస్తవిద్యాధికుండగు నెన్నునోటి వాని కితండు సాటివాడు
ఆశ్రయించినవారి ననుకంపగను కొండ,పీటి వాని కితండు సాటివాడు
నిరతంబువారినిధ్యానించి పోరు,కూటి వాని కితండు సాటివాడు
స్వపరిపాలనము సత్కృప నేలుబాటు,నాటి వానికితండు సాటివాడు

గీ. కటకటా యెట్టిసుగుణముల్ గల్గువాని
పైని శ్రీకృష్ణదేవుండు పంతముగను
అంతకుని చెంతకును బంప నలవిగాని
ప్రతిన గావించెనిట్లు దయారసము మాని.

గయ— కాఫీ - రూపకము.

1 నందగోపబాలవ్రజ । నారీహృల్లోల
కందర్ప హితనుతపద । కాంచనమయచేల ॥ నం ॥

2 నవపద్మదళాక్ష భువ । నత్రయపరిరక్ష
కువలయ కంటకా వ । కుంజరహర్యక్ష ॥ నం ॥

3 సిన్నెనన్మెనాను రజ । సిరిరుడనుగాను
అన్నానన్నాచుభారి । మంతయునిదేను ॥ నం ॥

4 వాసరమణివాస గజ । వరద చిద్విలాస
భాసమానబాలాజీ । దాశరధి సిరాస ॥ నం ॥

సీ. రమ్యభోగములనింద్రపురమ్మునుజయించు, యీమణిపురమునందేలు
సుకొ । నామాటమీరక నటియించుచున్న నా, యింతికి నాధార
మెవ్వరొకొ । వినయప్రవర్తిత నను గొల్చు గంధర్వులకు విచా
రంబుసేయు నెవరొకొ । తరుమునాకొండ నుద్యానవనంబునం, ది
రుగునాహితులం జింతురొకొ ।
గీ॥ ఉర్విపై నెరుగక తప్పు నొనరించు
నకటా యేల కోపించె నాముకుందు
డతనివారించు వారెవ్వ రవనియందు
దైవమా దీని నేనెట్లు తప్పుకొందు ?
మంత్రీ పుష్పదంతా! నీబిడ్డలచాటున నాబిడ్డలనునుము.

పుష్ప—దేవా! అధైర్యమొందసలదు. వాసుదేవుండు భక్తవత్సలుండు
గాన మిమ్మాతడు క్షమింపక మానడు.

గయు—చిత్రరేఖా!
1 శో॥ పావనవంశంబున జనించి నా । భార్యవై యలరినావు
సేవలనేకములొనరించి నా । చే మెప్పొందితివి
1 నాకు నీకు నింతకాలమునకు । ఋణమ్ముదీరె మైత్రిప్రియురాలా!
శోకింపకె నను మనమున దలచి । మగ దలపుము గుణశీలా॥

సీ॥ మనచిత్రసేనుని మహిపతిగా జేసి, యువరాజుగా దమ్మును నుపుమను
ము । మంత్రిచెప్పినమాట మస్తకంబున దాల్చి, యెనయుకల్ రాజ్య
మేలుమనుము । పితృభక్తిబిడ్డల వేలుగా జూపక, తనప్రాణములు
గాగ దలపుమనుము । ప్రభువను పేరు సార్ధకమగునట్లుగా, వ్యవహ
రించుటయె నావాంఛయనుము
గీ॥ నేటితో దీరునింక నా నీఋణమ్ము
ప్రాణసఖ యిది యంత్య సంభాషణమ్ము
సుదతి! కడసారి నీమోముజూడనిమ్ము
కలతబడనేల తెలుచు నర్త దలచకొమ్ము॥

విప్ర—జీవితేశా! మీయాఁడుదానగాన నేవచ్చెద. మీరులేని రాజ్య మేల? తనువేల?

గయు—సాధ్వీమణీ! పిల్లలు పసివాళ్ళు వారలెట్లైన జూతురు. శ్రీకృష్ణుండు భక్తవత్సలుండను పేరాతని భక్తుండ గాన నన్ను క్షమింపక పోడు, ధైర్యముగ నుండుము. (అని పార్థు నాశ్రయింపజనుచు మార్గమధ్యంబున).

దుర్యో—అయ్యా! మీరెవ్వరు మీకీశ్రమ మెందులకు?

గయు— ముఖారి—రూపకము.

1 ఏమని తెల్పుదు భూపా । సామజపురాధిప
2 రాజసుందర వేగముగ । నామనోభ్రమ తీరినయుడనయ్యా॥ఏ॥
4 గగనపథమునందు నే । గమింపుచుండు
నగధరుని దోసిట నిష్ఠీవ । నంబు పడ నెఱుఁగకుండఁగ ॥ఏ॥
4 అలుకఁబూని చంపనెంచి । అట్టులవిని కోపమున
నలినాక్షు మిత్రుండగు । నర్జును నాశ్రయింపవచ్చితి ॥ఏ॥

దుర్యో—పిచ్చివాఁడా! కృష్ణార్జునులిర్వురు నేకగ్రీవముగ జరింపుచుండ, దరియగాగ నంభీరుండగు పార్థుఁడా నిను గాపాడువాఁడు?

గయు—రాజరాజా! కరుణించి నాప్రాణరక్షణ సేసి మహా యీ పుణ్యము కట్టుకొనుము.

దుర్యో—గయుఁడా! భయపడవలదు. కార్యసాధన మాలోచించెదము.

గయు—దుర్యోధనమహారాజా! చిత్తము.

నార—(ఏకాంతమున) సుయోధనా! పిచ్చిప్రయత్నమేల.

గీ॥ నారదుఁడు దోఁచినగతి బల్కునదియెడ నిచట
లోపమున గంతులిడుచుండు కొంతమంది

గోపబాలురతోఁ బోరుగోరుకొనుట
తగరు పోతరేకొ గొండను దాకినట్లు॥
గీ॥ కవ్వడికి కృష్ణునకు బోరుకగ్గలేని
యజ్ఞునుండిల్లు నిక సందియంబు లేదు
తక్కు పాండుభూనాథు నాత్మజుల మీరు
క్షణములో గెల్వవచ్చును కౌరవేంద్ర.

వ. మఱియు ధర్మవర్తనములో మావంటివారు లేరను నారభిమానమొకటి పాండవులకు బుట్టియున్నదిగాన గయుని విడుతురో లేక ప్రాణత్యాగమునకు సమ్మతింతురో దీనిమూలమున దేటపడును.

కర్ణ—మునిచంద్రమా! మీరానతిచ్చినది సత్యము. మఱియు శకుని యభిప్రాయమేమో?

దుర్యో—మాతులా! ఈమహాత్ముం డానతిచ్చిన సంగతి వింటివిగదా నీయుద్దేశ మేమి?

శకు—కౌరవనాథా! నారదమౌని సెలవిచ్చినది సత్యము.
సీ॥ పాండునందనులపై బద్మాక్షునకు బ్రేమ, గలదన్న మాట జగద్విదితమె
శుభదాయకంబగు సూనృతవ్రతుడౌయ, జాతశత్రుండిక జగతినిండె
నిరతోపవాసియై యాకిరుతలి గొనుచుండు బలవంతుడనుటకు బకుడె సాక్షి
వరధనుర్విద్యలో బలసవ్యసాచికి, గలనేర్పు మనమెరుంగనిదెకాదు
గీ॥ కనుక పాండవులుండు తావునకు గయుని
బంపు డభయంబొసంగు నాఫల్గునుండు
పిదప వారినరుల్ రణము సేయుదురు రణాంత
రమున యోచింపవచ్చు గౌరవము లేక॥

నార—(గయునివంకజూచి)
తో. ద్వైతవనంబుననున్న పాండునం। దనుల పాదములుపట్టి
నీతాత్పర్యము నుడువక కవ్వడి। నీశరణనుచు మొరబెట్టి

అభయంబిచ్చినపిమ్మట సంగతి । నంతయు దెల్పుము గయుడ
శుభముసీకుగల్గునునమ్ముమునా । సూక్తిసుగుణసముదయుడ॥

శకు—గంధర్వరాజా ! పార్థుండు నిన్నుగావలేదని సందియ మొంద వలదు యేలయన.

1 శ్లో. భండనమున శంకరుని మెప్పించి । పాశుపతము గొన్నాడు
ఖాండవవనమునుగాల్చినాడు యు । క్షగణము నదల్చినాడు

2 అట్టి విజయుండు దేవకీదేవి । పట్టినిగెల్చుటవింత
రెట్టిన గుప్తిప్రాంగుణా । నికి లింగమనగ నెంత॥

గయు—ఈ సంగతి మొదట చెప్పిన నప్పుడే చనియుందు (అని ద్వైతవనంబున ప్రవేశించి పాండవమధ్యముం డగుదెంచు మార్గమధ్యంబున జతికిలంబడి కన్నీరువిడుచుచు)

ముఖారి - ఆది.

1 దైవమా నేనేమిసేతునో ॥దై॥
2 ఈవిపదాబ్ధిని నే నెట్టులదరి । యింతునో తెలియకున్నది కటకటా॥దై॥
3 సరసిజాక్షు ఖలులైన దిక్కు నెక్కరి। స్మరియించుమాత్రంబున వా
రోగిచేసినట్టి నేరమ్ము । లెన్నియైనగాచువనుచు బుధులందురు ॥దై॥
4 నిరతము నినుబూజింపుచు నీకొక । జరియించితి నేదెలియక చేసిన
నరసులెల్ల క్షమియించుట నీ । కరుదా? శ్రీ. గోలాజీవరద ॥దై॥

(ఈ యార్తధ్వని విని పార్థుం డగుదెంచి)

అర్జు—అయ్యా! ఇట్లువిలపింపగారణం బేమి.

గయు—అయ్యా! మీరువచ్చిన మార్గమునుబట్టుడు నాకొక విపత్తు సంభవించినందున నిట్లు విలపించుచుంటి మఱియు నావంత మాన్పువారలీ ధరణినుండరని శోచకు.

అర్జు—(నవ్వుచు) ఈపిచ్చితనము విడువుము ముగ్గురంబున ఫాలనేత్రుని నోడించిన పాండవమధ్యముని కంటబడిన యార్తజనులు రక్షణకాకుందురా?

గయు—ఇట్టిప్రగల్భములు పల్కినవారి ననేకులజూచితి.

అర్జు—మీరట్లు యోచింపవలదు నేనభయం బొసంగితి సంగతి దేటపర్చుము.

గయు—నాకు శరణమిచ్చినట్లు దగిన సన్మానమొనరించిన విన్నవింతు.

అర్జు—అభయమొసంగిన పిదప నత్తమక్షత్రియవంశసంభవు లన్యముగా వ్యవహరింతురా? నేనాడుమాట దప్పువాడగాను నేడు దప్పితినేని గురుద్రోహ మొనరించినట్లు.

గయు—మహాత్మా! నేను మణిపురంబేలు గయుడను సత్యలోకంబున నలువను దర్శించి యాకాశగమనం బొనరింపుచు వచ్చుచున్నంత యమునానదీతటమున నర్ఘ్యమిచ్చు వాసుదేవునిదోసిట నాష్ఠీవనము పడ నతండు నన్వధియింతునని ప్రతిన గావించె.

అర్జు—ఆహా యెంతటి మోస మెంత మోసము. గయుడా మొదటే సంగతి నేల వెల్లడింపకుంటివి. మా కనేకోపకారము లొనర్చిన వాసుదేవునితో నిప్పుడు మిత్రకలహము సంభవించినదిగదా ?

గయు—మహాత్మా! మొదటవిన్నవించిన సభయంబీయరని యనుమానించి [illegible] పగచితి. సత్తమక్షత్రియాన్వయ సంజాతులగు మీరిట్లు వేఱుగా యోచింపతగదు.

అర్జు—(తలయూచి) మా యన్నగారేమందురో కదా? వారికెట్లు నీసంగతి యేమని చెప్పుదును?

గయు—మహాత్మా! మీదే భారము.

అర్జు— పూర్వకల్యాణి - ఆది.

1 ఇంతమాత్రమునకై చింతింపగనేల గయుడా సుగుణచయుడ । ఇం॥

2 వంతనొందవలదు నాకంఠమున । ప్రాణములున్నంతవరకు వెరవకు॥ ఇం॥

3 జననీ నాసోదరులుభయమున నన్ను బాసిపోయినను । పోనీ సుభద్రమానుమని

మొనయుకంటి నాకుదండమిడిన । నిక్కని, బాలాడిశేలిన
వనజాక్షుడు సమనోత్సాహంబున । వచ్చినరాని, మత్తేభ
గమనీ ॥యి॥
(పిమ్మట గయునివెంటబెట్టుకొని పార్థుండు చనుదేర)

ధర్మ— అర్జును నాలోకించి.

చ. తలపగ కాలకేయులును, దానవపుంగవు లసురులున్ వేళ యు
ద్ధముల నదలించువేళ స్మరసూదను తోడ ననిసేయువేళలన్
గలకలనాడు తాపసముఖంబున నింద్రుని గొంకబోవు గ
ల్వాల చెలినాశ్రిత సప్తగను పట్టెను కారణమేమి తమ్ముడా.

అర్జు— శంకరాభరణం - త్రిపుట

1 వినుడవిన్నవి యున్న విన్నపమ్ము ॥యే॥
2 సోమవంశ ప్రదీపా! కురుకులాంభోధిచంద్రా! సూనృతాలాప ॥యే॥
3 భయమాతుమున్నె వచ్చె గయుడు విజయా! శరణాగతు నిశరణనే ।
దయారసము జూపి నెలియక యా। భయమిచ్చితిని మాటిచ్చుదనం
త । నయుండలుకతో వహించి యాగయు । భయమనుచు పురికినంప
ప్రబోధన జేసెను ॥యే॥
4 అనిన రీతిజేయక విడ । నుడివిన నపకీర్తి మెచ్చె
దూరమున బాలాడి శేలిన । వాడు మనకు జాలిమేలు జేసె
నాడు నానిచ్చెడు మాట యిపో । ఆడిన కృతఘ్నులమనుచు నై
దోడ జనము । లెల్ల మనల నను కొనరె ॥యే॥

ధర్మ— ఆనందభైరవి - త్రిపుట

1 ఎంతటిమోసమయ్యెనునా । కేమి యోచనకటకటా ॥మో॥
2 మంతనమున జెప్పకుండ శరణు । జొచ్చెనా ? గయు ॥మో॥
3 సంగతి నరయకుండ నెట్లు । శరణమిచ్చితివి తమ్ము
డ్రమింగుసది తాప్రమింగునది । రెంటినరయకుండగ వ్యవహా
రింతురా? లోకులు కటకటా ॥మో॥

4 కురునాయకుండు మాశాస్త్ర ము । గ్గులు దలంచినగాని ।
హరిసత్కరుణ నా । యందుగలదంతేచాలును
మరిలోపము లేదనుకొంటి । వనవాసమున నేనుంటి ।
వరిపాలిత బాలాజీ । ప్రాపుమాకు నేటికి సరిహా ॥మెం॥

అర్జు—అన్నయ్యా! తెలియక శరణమిచ్చితిని. క్షమింపుము. మఱియు
రాజన్యుల కాతని జనగ క్షణము కలదా?

సహ—సోదరులారా! మించిన దానికి చింతింపనేల? మన భీమన్న వచ్చిన
పిమ్మట కార్యసాధన మాలోచింతము.
(అంత భీముడరుదెంచి యీసంగతివిని కోపించి)

భీము—అన్నయ్యా మీరెరుగని ధర్మము లేవి? మనకు ప్రాణమిత్రుం
డగు వాని దానవులపాలు చేసెదవా.

ధర్మ—తమ్ముడా భీమన్నా! వేరొక విచారము వలదు.
1 తో. మనచేతనెందఱు మన్నింప ఖాండవ । వనము మంటగల్పించె
మనకు నాలుగువలస చిత్రరథుని । మనము యుసభ యిప్పించె
1 మనచేత నెగడ యుల రాజసూయ । మహాధ్వరము జేయించె
మన యాలికి బట్టలనిడి సభలో । మానము సంరక్షించె.

వ. కనుక నట్టిపరమాప్తుండగు మాధవునికి అన్యాయమునకు
సమ్మతించుటెట్లు? గయునిచ్చిన లోకనింద, పరలోకహానికలుగక మాన
వు. ఈయకున్న విశ్వాసఘాతుకులము గాము. ముందు నుయ్యి వెనుక
గొయ్యి యనునట్లున్నది.

భీము—అన్నయ్యా! పార్థుడు తెలియక జేసెనని తానెఱుంగడా? మాధ
వుండు క్షమింపక యన్యాయమునకువచ్చిన దండింప దాల్చుండగు
ను. మనము ధర్మంబు విడువకూడదు. మఱియు,

1 తో॥ బలకృష్ణుల సాయమున బాండవులు । భాసిలుచుండిరిగాని
బలహీనుల రణభీరులంచు చెపు । బాడుకిగలదిలపైని
2 ఈయెడ రంగస్థలమున కృష్ణున । కెదురునిల్చిసమరంబు
జేయబూనకుంటిమేని జగతి । న్యాయునాయపయశంబు.

వ॥ కావున యుద్ధమే కర్తవ్యము. అన్నయ్యా మీయుద్దేశ మేమి?

ధర్మ—తమ్ముడ భీమన్నా! నీవు చెప్పినది నిజమే. మరియు

గీ॥ వారికి గనుసయ్యె పాండవులంతవారు
నయవిరుద్ధంబుగా నాడు నడచిరంచు
మనల నవమానముగ జెప్పి మనుజు లెల్ల
మము నటించుచుందురు కావున మనకు ధర్మ
మూనుటయె న్యాయ మేది యొప్పునగా॥

భీము—అర్జునా! నీయభిప్రాయ మేమి?

అర్జు—అన్నలారా మీరెరుంగని ధర్మములుగలవా? శౌర్యము మించి
నాసరి. లేదా పలుమాటలేల

ధర్మ—నకుల సహదేవులారా మీయుద్దేశ మెట్లు?

నకు, సహ—అగ్రజులారా!

గీ. దేవతలు తర్చు బుధుల శోధి తురనుచు
మహిని సాధుకీర్తి కలదు నృపాధిపులకు
మనల నరయంగ నెంచి యీమాత్ర నట్లు
దల వహించినయట్టుల దలచినాము॥

వ॥ కావున యుద్ధమే కర్తవ్యము గయుని నిలువవలెను.

ధర్మ—తమ్ములారా! నాయుద్దేశమునకు సరిపోవునట్లు పల్కితిరి.

నారద—నందనందనా! అర్జునుండు గయునకభయంబిచ్చెను.

వాసు—మునీంద్రా! నాప్రాణమిత్రుండగు విజయుండు నాప్రతినవిని
యభయంబిచ్చెనా? చిత్రముగనున్నది అయినను గయునివిడువు
డని వర్తమానము పంపెదను. పిమ్మట వారేమందురో దానినిబట్టి
వ్యవహరింతును (అని యిందుమూలమున నారద ధార్తరా
ష్ట్రుల సంధియములు నివారణ జేయదలంచి)

వాసు—అక్రూరా! ద్వైతవనంబునంగల పాండవులం

బేహాగ్ - ఆది

1 అనుమానమా నానుమానమా ||మాను||

2 చనుదెంచి నాకడ । జగడము పాండవుల ||మాను||

3 అనుగుబంధుగులసి । మామామ నెంచితి నా
ఘనప్రతిజ్ఞ విని గయుని రక్షింతునని
ధనంజయుడు శపథము నిచ్చినట్లు । వినియుంటిని తనకునిట్టిపట్టు
చనదని నరునకు బుద్ధిమప్ప । శమనతనయునకు నచ్చజెప్పి
తనసంగతి పెనువారిని గాల । గనిపెట్టకయె గోపాలవనగర్వా
బునదృష్టపుట శిలభూనలసామ్య । మిన్నగతి జనగ పాలితశ్రీలాజి
లోకైవైరము ||మాను||

అక్రూ—దేవకీగర్భశుక్తిముక్తాఫలా! చిత్తము (అని సుభద్రాసహితుండై చని ద్వైతవనంబునందు నొక పర్ణశాలలో సుభద్ర నుంచి పాండవులపాలికిం బోయి)

ధర్మ— అక్రూరా! నిన్నుజూచినంత మావారినందరజూచినట్టులయ్యెను

పీల్గా - ఆది.

1 సేమముగ నున్నారా ? శీఘ్రముగ జెప్పుమ ||సేమ||

2 కోమలదేహుడు । వేణుగోపాలుడగు మాబావ ||సేమ||

3 తాలపాణిపాండురుడు మా । తమ్ముడు మాసౌభద్రుడు
బాలాజీదయవల్ల సత్య । భామాదిరాణివాసమెల్ల ||సేమ||

అక్రూ—అందరు క్షేమముగానే యున్నారు.

ధర్మ—అక్రూరా! ఇట్లువచ్చుటకు గారణమేమి ?

అక్రూ— కల్యాణి - ఆది

1 మీతోడ దెల్పుమనె నానందనందనుడు ||మీ||

2 మీతమ్ముడౌ కపి । కేతను ముందలింపుమని ||మీ||

3 నెయ్యంపుబంధుగు । లయ్యాడి
కయ్యముకోరకై । కాలుదువ్వగూడదనుచు ||మీ||

4 అతను చేసినట్టి మేలు మఱువక । బతిమాలంగ గయుని విడిచిపెట్టు
టలు ఉచితంబు గాకున్నను యుద్ధ [illegible] గదలు [illegible]॥

వ. ఇట్టి మహానీయులు మిమ్ము బ్రార్థించుటయే చాలు. నను దీయక గయుని విడువుడు. సమ్మతింపనియెడల మీ మీ యభిప్రాయములను త్రికరణశుద్ధిగా వెల్లడింపుడు. పెక్కుమాటలు వలదు.

ధర్మ—చెప్పుటకేమున్నది? వాసుదేవ [illegible] నా పలుకులుగా విన్నవింపుము.

సీ. అతఁడు నాకన్న చిన్నవాఁడంచు [illegible], [illegible] ప్రతిమాలుకొంటి
నను ము । [illegible] పాండుజననాథసుతుం [illegible] యశోధ
నుల గావించెనను ము । అభయమిచ్చిన గయు నప్పించినాకు, వసు
ధలో నపకీర్తి [illegible] । బంధుల నపకీర్తి పాలు గావించుట
తనవంటివారికి దగనిదను ము ।

గీ. నందసూనుని [illegible] నను ము
పెద్దవానిమాట [illegible] పుమనుము
కవ్వడి యొకప్పు తప్పిదొక్కటియె యనుము
పార్థు క్షమించి గయుని గాపాడుమనుము.

భీము—అగ్రజా! నా పలుకులుగా విన్నవింపుము.

సీ. చక్రానలజ్వాల సైపక [illegible], [illegible] నన్న [illegible]
ఖలు జరాసంధు నాఁడు [illegible] సేయగ, మున్న నాకు [illegible]
రాజసూయమహాధ్వరము సేయ బూనికొన్నపుడు [illegible] నన్న మాట
పురుషోత్తమా నాకు బుద్ధిభిక్షము బెట్టు, మని వేడగు [illegible] మాట

గీ. రీతి మఱువక నడచుట నీతియగును
తానెఱుంగని ధర్మములాన [illegible]
గయుని విడచిన నపకీర్తి [illegible] నను ము
కరుణచే గయు పార్థుల [illegible] నను ము.

అర్జు—నా పలుకులుగా విన్నవింపుము.

ఝంఝూటి—రూపకము.

1 బావగారిపాదములకు । వందనమనుము
కేవలదేవుఁడని యెఱి । గినదేయనుము ॥బావ॥

2 మాకు జేసినట్టిమేలు । మఱువలేదనుము
రాకాలమున బుట్టినవా । రము మేమనుము ॥బావ॥

3 ధర్మవిరుద్ధంపుమాట । దలపెట్టననుము
నిర్మలహృదయుండగు గయు ! విడువమనుము ॥బా॥

4 రోసమునమాని । దూరమూ లోచింపుమనుము
దాసబాలాజివరదుని । దయ యుంపుమనుము ॥బా॥

నకు— నవరోజు—ఆది.

1 తగదు తగదనుము । తనవాటివారికి

2 సుగుణుఁడౌగయునిపై । పగబూనియుండుట

3 గగనపథమునందు । గమనింపు చారియును
దిగువను జూడకుం । డగ దమ్మునమియగ
ఖగగమనుఁడు సర్వజ్ఞుడయ్యు నా । గియును నిరపరాధియునగ
లోకులునగుదురన్న శంకయైనలేదె । పగవహించు ।
ఘోరప్రతిన జేయుట ॥ ॥తగ॥
తనభక్తుడుగయుఁడర్జునుఁడు తనబంధుఁడు
వనజాక్షునకు బెర । వారలెవ్వరిందులో
తాప్రతిజ్ఞ జేసినట్లు దెలియక । ధనంజయుండభయమిచ్చె
గయునకు బసిబూని స్వల్ప కార్యంబునకై । పదమాపై
నూనుట బాలాజీకి ॥దగ॥

సహ—గీ. సోదరులయభిప్రాయమే నాదియనుము
విశ్రమయుఁడాతడనుమాట విశదమనుము

జగతి మేమెత్తినది నరజన్మమనుము
యేదియెటులైన దనదే ప్రసాదమనుము.

వ. మఱియు నీపేరు సార్థకమగునటుల నచ్చజెప్పుభారమునీది

అక్రూ—సరిసరి మీరాగానతిచ్చినరీతిగనె విన్నవింతు. (పార్థునివంక జూచి) అర్జునా! సుభద్రాదేవి నీకైనిరీక్షించుచున్నది.

అర్జు—అటులనా! వచ్చెద (అని వచ్చి సుభద్రనవలోకించి)

సీ. ఘనఘనాఘనగప్పినగతి నెఱసి, నూఱ్ఱిగబ్బిన కచపాళితోడ
పసిడిబొమ్మను మసిపట్టినభాతి మాసినబట్టగట్టున్న తనువుతోడ
జడమునను జీవెల్వడిన తామరచంద, మున ముద్దుకొన్న నెమ్మొగముతోడ
తమ్మిరెమ్మలమీద మున్నెదల్వాలిన, గతినున్న యురమోడ్పుకనులతోడ
గీ. నున్న నినుజూడనయ్యో నాకన్నులెంత
గోసమొనరించెనో హరిణి దబుట్టి
పాండుభూజాని కోడలవై మదీయ
భార్యవై యిట్టులుండగవలసివచ్చె.

సుభ—జీవితేశా! దైవవైపరీత్యమునకు మనమేమి చేయగలము. నా నిమిత్తమై చింతింపవలదు. మఱియు నక్రూరుని ముఖంబున మాయన్నగారంపిన సందేశము వినియుంటిరిగద?

అర్జు—ఆ, వినియుంటిని. నీవువచ్చినదెందులకు?

సుభ— కాఫీ—ఆది.

1 నామనవినేనుచిత్తగింపుము గుణధామ దీని దూరమాలోచింపుము ఘనశ్యామునితో నెయ్యముగావింపుము కనుక జంపి మన కులముద్ధరింపుము ప్రియ ॥నా॥

2 దయ నన్నగావించినమేలు మది। దలచినదుచుటడిపీలువందగయు నిచ్చిన సిందలవాలు కా। గలరసిమెంచిరిగాబోలు ప్రియ॥నా॥

3 మేరలేనిప్రేమతో నాసోదరుండు! మీయెడను లణగింపలేద

యుపకారము జేసిన నానిమీద గత్తి । గట్టిన నపయశము రాద ప్రియ ॥నా॥

4 రంగడైన నందరికి హితముగ నను । వంగగలద్రౌపస్తులము మన సంగతి యోచించుట లుచితము । కను చెప్పుట చెల్విత నా మతము ప్రియ ॥నా॥

5 ఆలకింపుము నామాటల నెట్టక । మన శాలాజీక భోగుదల పెట్టక గుణశీల విడుగనుని చేపట్టకనే । జెప్పలేదిప్పుడు మీపయి గిట్టక ప్రియ ॥నా॥

అర్జు — కల్యాణి — ఆది.

1 ఇంత తెలివి లేక నీకుగలదని యెంచుచునైతి సుభద్రా! ॥ఇం॥
2 కాంతలకు సృష్టినింటిపై । నిల్పేమను నేంచుంగనిరియా ॥ఇం॥
3 పరసౌఖ్యము యోచింపక ప్రస్తుతి । ఫలముగోరితివిగాని యగయ్యనైతికాంక్ష మగనిక్షేమ । బభ్రుమాంబిప్పినవాని వెఱచి పగవానికిచ్చిన గాయని । వీటికిజనరే? మాంసిని నరపతులకుబుద్ధి సెప్పువారలు। నాతులా? చెప్పిన వినీతులా? ॥ఇం॥
4 నయపద్ధతివిడనాడ నా దప్పు । నడిపెరంపిటాకు భూవలయమున నపయశము రాకపోక గా । లాంజీ వరనకుమాపై దయలేక మొట్టిపట్టు । దలపహించె నీకు గల దయకు సంతసించితి నేదియెట్లు జరిగినా గయుని విడువ ॥ఇం॥

(ఇట్లన నేమియు నన లేక స్వస్థానమునకు జేరె)

వాసు — అక్రూరా! పాండవులు సుఖులైయున్నారా?

బల — క్షేమసమాచారములకేమి.

1 శో॥ ఉన్నారా? గయుడు ద్వైతవనము । నొప్పుగ బాస్థుని చెంత గన్నారా? విన్నాదరమున నలకౌంతేయులు గుణవంత
2 వినయముతో జెప్పిన నీమాటలు । వీనులొగ్గి విన్నారా? కనికరము మాని మాపగతుండగు । గయుని విడుతు మన్నారా?

అక్రూ—సీ॥ గయునిచ్చి యపకీర్తి గానలేము కొలిచినప్పు, డుమియింపుమని
యె నాశ్రమనఁజాలు। అభయమిచ్చుటమహాసుభమని భావనే,
ద్విజవిద్య నేయును దుసిలజాలు। ధర్మంబువిడిచి మదర్థంశం
బునకుగీళం, కమి నెట్టన నెష్టసంగధ్వజాలు స్వల్పకార్యమున
నైక పగబూనియుండుట. తనకుగూడదని వ, త్కానకులుంను
గీ॥ అగ్రజుల యభిప్రాయంబు ననుసరించి
నను చూటయె విధియని కనిష్ఠుడు వచించి
వాడు గను దూరముగ యోచన నొనరించి
యాకమునకు పత్రిసరించిని వ్యవహరించి॥

బల— కళ్యాణి—రూపకము.

1 వింటివా? తమ్ముడా! ॥వింటి॥
2 తుంటరులగు పాండుసుతులు తెలిపిన సందేశము ॥వింటి॥
3 ఎవరికి దాయులమగూర్చి। యీరాజ్యమాయదలచితిమో
యెవరిని ధర్మవర్తనులని యెన్ని మేలు జేసితిమో
యెవరిని ప్రాణసములుగా। నెంచితిమో బాలుండౌ
సవరదాయలు। యట్టిపాండవులు మనకు బగవారైరి ॥వింటి॥

వాసు—ఎంతచిత్ర మెంతచిత్రము! మహాలోక భారము భరించిన నా
కే యెగ్గు తలంచిరి.
సాత్య—అన్నయ్యా! మీకెగ్గు దలంచువారు మేదినిలేరు.
వాసు—అమ్మాయీ సుభద్ర! నీవుగని యభిమానముఁజూచితివా?

సుభ— సవరోజ—ఆది.

1 అన్నా! వినుమా! విన్నపమొకటి ॥అన్నా॥
2 ఎన్నరానిక గుణాకర సహృదయుడ। నీవదనిను నేవేడుకొంటినో ॥అ॥
3 నా మొగమైన జూచి నరుని గరుణింపుమో ॥అన్నా॥
4 వానోటిపాలు తుడిచి! నన్ను ముద్దుగ బెంచి
యానరునకుగూర్చి। నట్టివాడ వీవెకా

తా న్మనర్చినట్టి మంచి కార్యము। దన చేతులతో శాపము చేసిన
గ్లైనము నిందించుటగలదో। యన్నా! నీకట్టికీర్తి వలదో ॥అన్నా॥

5 లోపయాశమబ్బునని। యూరకొంచిచిరిగాని
కపటవృత్తిని నిన్ను। గదియువారే? పోగ
గదధమలనాగ సుపుకు కుమ। స్పృశనియ్యము మేన యత్త బిడ్డల
నెక నున్నకదా పాపము పిన్నటిని గాక పాలితకాలాంతి ॥అ॥

వాసు— ఖమాచి—రూపకం.

1 చాలును పోవోయన్న సుభద్రా! తనకు గా నీకీ జనభద్ర చాల్ ॥చా॥
2 శూలిని డ బోలినట్టి। శూరుడు గాను ఖలు
గాలకేయులు జంపిన। ఘనుడు గాను సంఖమునకు ధృష్టి
నాసు చాల్ ॥చా॥
3 గొల్లవారి పాలుద్రావి గొల్లలగు దేవరాయుడు
పిల్లనగ్రోవూదినట్టి। గొల్లవాడని నరుడు
పిల్లగాని బాలుని దట్టి। బిగ్గరగ నడచె?
గొల్లగాని వినుము నీ। గొల్లభుజ గర్వము ॥చా॥
4 మానిని వినుము దనకు మేనమామ యనియెడి తప్పా
కిరీటిని సమకూర్చుట కొండనత తప్పా
సాటివారలను మించి। చిన్ననాటనుండి చెలిమి జేసి
బోటీ! మేలొనరించుట। మూఢవత తప్పా పోర
పాటున నే చేప్పన। బాలాకి జేసె తప్పా
పార్థుని ... తప్పా। క్షమియింపు మనుచు చెప్పు ॥ ॥చా॥

గీ॥ మగనిక్షేమంబు గోరుట మానవతుల
నైజమే నిన్ను దూరుట నాది తప్పా
మున్నుగా వచ్చు వీనులకన్న వెనుక
వచ్చు కొమ్ములు వాడిగావా? సుభద్ర॥

అభి— నవరోజు—రూపకము.

1 నల్లమామా! నల్లమామా॥ ॥నల్ల॥

2 తల్లి మొగమైనజూచి। తండ్రినిగాపాడుమో ॥నల్ల॥
3 నీతితప్పినవారలని। భూపాలము దప
ఖ్యాతి వచ్చెననుచు। భీతిని రీతిని జేసెరి
నీతో బోరాడ రేపు నవారు। నిందలకును భయపడుచున్నారు
జగన్నాథా! నిన్నే నమ్మినారము మేము దరము
నీ వాగము పాలిత బాలాజీ! నీదే భారము
(బలరాముని వారిజూచి)
5 నల్లనయ్యా! నల్లనయ్యా
6 తల్లి మొగమైన జూచి నీతప్పునికనైన కావుమో ॥ నల్ల ॥

బల—అభిమన్యా!

ఉ॥ క్రిన్నన దుష్ట కష్టములుగాచియు నన్ను కుమారుడు మి
నమ్మిన పాండునందనులనైజము తెలిసె నల్లనయ్య పో
పోయెనకట్టవారలకు బుట్టిన దుష్టపుదర్పకూర కా
కుమ్మరి వాని మానమున కోజన నిత్తునె చెంబుకున్న నే?
(ఇట్లు తిరస్కరింపబడి సుభద్ర కుమారుని గోడు విడువ చుండ)
రుక్మి—అమ్మో సుభద్రాదేవి! నీ కొడుకము చిన్నబోవుటకు గారణమేమి?
సుభ—మ॥ వదినా! యేమనివిన్నవింతు వినుమా ప్రాణేశుడా క్రీడిపై
మదినల్కంగొని యున్న వారలనె నే మాటున్నదర్శించినే
పదపద్మంబులబట్టి కావుమనుమన్నా ప్రార్థిప క్రుద్ధాత్ముడై
పదముం చున్నను మీర వచ్చితిని నా ప్రారబ్ధమెట్లున్నదో॥

రుక్మి— ... —త్రిపుట.

ఇంత రాజింతేల వనేలనె ॥ఇంత॥
కాంతుని బ్రోవదె వెళ్లి మీవదనేర్చెదనె సుభద్రని ॥వింత॥
బాలాజీదాసానుడా॥ బాలగోపాలుని
మాలిని నేనుండగ। నా పాలిటిమాటచెల్లింపడ

స్త్రీలుగీచినట్టిగీటు మీాఱిన వారలుగలరె నీ వెఱుగ
వె లతాంగినారీజన లోలుండగు మీాయన్న యనగ నెంత॥ సు॥

సుభ—ఏదినా! నీదేభారము (అని చనియె)

నాను—సీ. అరవల్లరుసజూడనగు లేనగవుతోడ, వేడ్కబుట్టించెడి చెనిచూ
పుతోడ। అగపడీ యాగపడనట్టి నాభికతోడ, భ్రూమధ్య
మున జుక్కబొట్టుతోడ। నెమలికన్ తురుకరంగునను కంచుకము
తోడ, చెంగావి క్రొంబట్టుచీరతోడ। అందెచప్పుడు లేని నుం
దయానముతోడ, నాగసుకుందగుకుల్క నగలతోడ

గీ. తనువునంటె బుట్టనట్టి నెత్తావితోడ
చూడదగినట్టి యౌవనయువస్ఫూర్తితోడ
భ్రాంతి గలిగింపగల సౌయాంగములతోడ
రాగ గనుసంతసించితి రాజవదన.

రుక్మి—(పైటసవరించుకొనుచు) మీాలో నొకసంగతి విన్నవింప నరుదెంచితిని

నాను—చెప్పబూనుకొన్న యంశమేది.

రుక్మి— హిం॥ జంగి — ఆది.

1 చాలు చాలు మానుమో నాప్రియా॥ చా॥
2 బాల్యప్రాయమునుండి ఘనతర్కప్రసంపాదించి
కాలము ద్రోయు! మీాభావనగా రా? నాప్రియా॥ చా॥
3 నిరపరాధయౌగయ! శరయుని స్వేతహాయు
దెలుగక శరణమిచ్చె మానుమో నాప్రియా॥ చా॥
4 ఓయాదవశ్యామా నేను! నాయాడుబిడ్డగోము
కుయ్యాలింపగలేక వచ్చితి నాప్రియా॥ చా॥
5 మగడు నాగువాముద్దు మాట చెల్లించుటకద్దు
నగధర నాముద్దు చెల్లింపుమో నాప్రియా॥
6 తగదు తగదు పట్టు దలబాలాజీ నిం డబుట్టు
మొగమైన జూచి కినుకమానుమో నాప్రియా॥ చా॥

వాసు— కాఫీ - ఆది.

1 పదవే చాలుచాల్ రుక్మిణీ॥ పద॥

1 పాద వేదండయానా! జాణా!॥ పద॥

3 మందయాన! చేసినట్టిమేలు । మరచితివి శ్రీ దమిరాదేలుగాక
సుందరగయుని గానకలచెనకుయా। సుందరాంగా మనోహరచెవ॥

4 అల్లసభలోన బాలాజీచే । నెంచకలిగి చూచున్న రుక్మిణి
జల్లైలనె గదా సిగ్గుమాలినా। చ్చితివిశిరసునీర్చు దగునటని॥ పద॥

రుక్మి— దేవా! నన్నుదిట్టినను విజయుని గాచుము.

వాసు— ఇందునిమిత్తమై నిన్నుదిట్టకపోదు; పాడునిగొట్టుమాన.

1. సీ॥ నినగవులు నీబింకచూపులు । నీచెరగుసవరింపులు
నినేర్పులు నీకల్ల-వినయములు । నిచతురపుమనసు వేసుల్

2 నకారాలును మాందెరాని మాట । మొనర్పుటబాసికిరాయి
నికౌగిరు నవస్త్రీలోలుండని యగుట మోహము విశిరు

3 పురుషులు తెగపులు ధర్మము లంటే। పురుషోత్తముల కేల
నరుని దండ కయ్యంబు మానని! నగరికి జనుమా తేళి॥

రుక్మి— గీ॥ తగునటని వచ్చితిని నగధరుండు
ప్రేమ నిపాటిమాట జెల్లింపరాదు
గడుసు వేసము ల్వేసి మోసగించవ్వ
నడిపి పోకుడు మగవాని నమ్మరాదు॥

(అని చనియె నంత కృష్ణుడు రథోత్సాహముగా నాసన్నగాంచి)

ధర్మ— తమ్ములారా? శ్రీకృష్ణుండు సమరమునకు వచ్చుచున్నట్లున్నది.

అర్జు— పాండవాగ్రజా!

శ్రీరాగము - ఆది.

• 1 భయమేలా? నయశీల । గయుని నేల కరుణాలవాల॥ భయ॥

2 దయమాని బాలాజీవనిదాను । యుద్ధమునకు వచ్చినగాని నేను॥

3 మూడుకములవాని మొగ్గరంబుల। నోడబుచ్చ కాలకేయగర్వము
నూడ బెరికినట్టినీయనుగుసై।దోడు పార్థుండ మీకు॥ భయ॥

ధర్మ—తమ్ముడా! అర్జునా! యుద్ధమునకు సిద్ధముగా నున్నారము.

కృష్ణార్జునుల సంగరము.

వాసు—అర్జునా! కాంభోజి - రూపకము.

1 దూరమాయెఁ జింపుమా పార్థ॥ దూర॥
పోరునాఁ [illegible] గోంగులకు మొంగుడకు దూర॥

2 మఱిది [illegible] నా । [illegible] ల తెలిపి
[illegible] వైరులను [illegible] కలి [illegible]॥ దూర॥

3 శిష్యనాలమును గెల్చి [illegible] పని గర్వమున
బహుబలుడకు వచ్చి [illegible] పతితన [illegible]॥ దూర॥

4 [illegible] మాటను జూచి [illegible]
[illegible]॥ దూర॥

అర్జు— దేవా! నీ విపుడు బలవంతుల [illegible] సాటిపడఁగ లేరా
మనకుగల ప్రాణసఖ్యమ్మెల్ల మఱువ లేరా
రాజునకు నిమ్మేనమామ [illegible] దినగుట
మానజాలను క్షత్రధర్మము ముకుందా॥

వాసు—అర్జునా! నా మేనత్తకుమారుడవయ్యు నా చెల్లెలను మోసపుచ్చి [illegible] నా [illegible] నీకీ తగని దుర్మార్గాచరణము కర్తవ్యమే? సమస్తజనులలో నన్ను బరాభవించుట నీకు న్యాయమే?

అర్జు—స్వామీ! మీ రెఱుగనిది లేదు. నేను సమరోత్సాహమునను ఉంటినో చింతాభరస్వాంతుండనై యుంటినో మీరే యెఱుంగుదురు.

వాసు—ఔరా! నిర్నిమిత్తవైరమునకు నిజవిచారము నీకుగల్గిన నింత సాహసింతువా? బాల్యస్నేహితులమగు మన కిద్దఱకింత పగ గల్గుటచే లోకం బాశ్చర్యపడుచున్నది. నీహృదయధర్మము నీలోకవిరుద్ధకార్యము లే చెప్పుచున్నవి. బలరామకృష్ణులు నీకు

దృఢప్రాయులుగా దోచుచున్నారు. మేమెంత [illegible]
మైనను నీభావముల నెఱుంగలము కాకపోదుముగా!

అర్జు—దేవా! [illegible] పాదపద్మములంగల [illegible] నిమిత్తవిరోధమునకే
చింతింపుచున్న నీవిట్టి యాలోచనలచే నేలబాధపడెదవు?

వాసు—అయ్యో! బావా, [illegible] కేమున్నది? ఇదియును [illegible] నీవల్ల
తాపకారణమే. నాచేతనగు నంతవరకు సుభద్రాప్రయత్నముచే రా
యబారమంపి యెట్లయిన సంధిచేయుట [illegible] యాలోచించి సమ్మ
తింపక తుదకిట్లు వచ్చితివి. నేనిప్పుడు [illegible] బలమారి నా
[illegible] నియ్యకొనక [illegible] గాలుద్రవ్వుచుంటివి.

అర్జు—దేవా! [illegible] వాయుకుదో [illegible] బ్రహ్మాదులకు
పూజ్యుడవైన నీవు [illegible] నైతిని.

వాసు—అయ్యో? నేనా [illegible]? నా [illegible] మాటలు
[illegible] వినకుంటివి [illegible]

బేహాగ - ఆది.

[illegible] నేవచింపు నాలకింపుము
గయుని [illegible] మేలుఘనుల [illegible] పైమాన ॥సు॥
[illegible] ద్రౌపది । [illegible]
[illegible] లక్క । [illegible]
ఖలులు భోజనమున విషము । గలిపి పెట్టినారు
నిలిచి భీముచే జరాసంధు । నిజంపించినాను
చెలికాడు మీకు పలుకరా [illegible] పగవాడనైతినా దేవిమె ॥[illegible]॥

వ. కృష్ణుని యవసరముతీరినదని యంతయు నిరాకరించినాడు. యేరు
దాటి తెప్పగాల్చినట్లయ్యె. నింత విశ్వాసవిహీనులయితిరి.

అర్జు—దేవా! నీవనేకోపకారములు చేసినమాట సత్యము. వానిని ద
లంచి మమ్ముద్దెప్పిన కార్యమేమి ? మేము విశ్వాసము గలవార
మో లేదో లోకమెరుంగు. మఱియు బ్రస్తుతాంశ మాలోచిం
ప వలయు. నీరుపోయినపిదప గట్టుగట్టిన లాభమేమి ?

వాసు—అర్జునా! శరీరమనిత్యము. మాట శాశ్వతము. ఉపకారము లెన్ని యో చేసిన నన్నిగతి నిరాకరించినచో పాండవులు విశ్వాసఘాతకులని నిందింతురు గాన గయుని విడువుము.

అర్జు—ఉ॥ అట్టులు శాశ్వతంబు లగు మాటలటంచు వచించినట్టి యీ
మేటివి నీవు దూర్తులెల్లనిను మే యదిదబ్బరగాదు; నేడు మో
మోటమున గయున్విడువ భూజనముల్ మమునిందసేయరే
మాటకి పాండుభూవిభు కుమారు లధర్ములటంచు కేశవా॥

వ. కృతఘ్నుడను నిందకన్న నధర్మాత్ముండనునింద గొప్పది.

వాసు—1 తే॥ ఆసనమునవిడువకున్న మునుపు కుమారుడున్న లాభమునకు సున్న
నానుసినతిగావింప దేవతాగ్నులకు ప్రభుజేయుచున్న
2 శ్రేయస్సా ముడ్డనైతి వేని నేజెప్పినగతి జేసిన
యీయయోనకి యుంటి వేని యిముష్టింపుముల నేకములోద॥

అర్జు—1 సీ॥ చనినారా దుష్టరాజులు భూచక్రమ్మును పాలించి
తొ. పోయిరి వెంటనుమూటగట్టుకొని ద్రవ్యంబార్జించి
2 తెలసధర్మార్గాచరణమును గలిగిన యశమ్ము
కలదే భూవలయమున బేరెడి చిత్రకీర్తి కలుగ నిజమ్ము॥

వాసు—అహహా! నీవంతధర్మమార్గానువర్తివి నేనధర్మప్రవర్తకుడనా? మానింద్రియములకన్న విరాగివలె చెప్పుచున్నావు. అంతరాజ్యభోగేచ్ఛ లేనప్పుడు రాజసూయమహాధ్వరము జేయ బూనినప్పుడు రాజన్యులజంపనేల? వారిధనరాజ్యంబులుగొననేల? ఆమాటల కేమి నాకుపకారమొనర్చువాడు నీకుపకారము జేసినట్టుగాదా? నాకవమానము వాటిల్లినప్పుడు నీకుగల్గినట్టుగాదా? నీకార్యములు సంపిగానెంచి నడుచుచున్న నీవిట్లు నేయందగునా? గాన గయుని విడువుము.

అర్జు—దేవా! నీవానతిచ్చినదంతయు నిజము కాని యధర్మఫలమబ్బునను వెరపు నాయుల్లమున గల్గుకొని యున్నది. మఱియు

సీ॥ ఆశ్రితప్పాటదోసమనిక దా ద్రౌపదికు,డలమాలసేవకుండయ్యెనాడు
ఆశ్రితప్పాటదోసమనిక దా శిబిమేను,విచ్చిమాంసమును సమర్పించెనాడు
ఆశ్రితప్పాటదోసమనిక దా దశరథుం, డతని వనపుత్రు నంపెనాడు
ఆశ్రితప్పాటదోసమనిక దా బలిచక్రి,వతిగా రాజ్యంబెల్ల వదలెనాడు
గీ॥ దూరినను నుడు మాటున్నగారు దప్ప
నాడశేకమె యాడపులకరగినారు
నీవెఱుంగనిదేద్ది నాభావమరయ
కదిపిచూచుచునుంటివా కమలనాభ॥

వాసు—అర్జునా! నేనెన్ని తెలంగుల జెప్పినను పట్టినపట్టు విడువకుం టివి. నేనెవ్వరినని తలంచితివి. చూడుము (అని విశ్వరూపంబు ను తాల్చును)

అర్జు— నాదనామక్రియ - ఆది.

1 తరియించెను నాజన్మము ॥తరి॥
2 పరమాత్ముని దివ్యరూపంబుగంటి
3 సదానందమునీంద్ర హృన్నివాసుని । సకలామరదుఃఖచయ నిరాసుని । చిదానందరూపుని బీ. బాలాజీవరదునిగంటినేను॥త॥

వాసు—అర్జునా! ఇంకనైన గయుని విడిచెదవా?
అర్జు—కం॥ పావన పాండుకులంబున
నావిర్భవమై జగత్త్రయంబేలెడి నీ
నావిరి నెచ్చెలినై నే
గావింపగజాల నేడకార్యము బావా॥
వాసు—నా మది చూపుటయు ననర్థమే తెచ్చెనా?
అర్జు—దేవా! చతుర్దశ భువనాధారుడవు
1 తే॥ నీదివ్యతేజమాలోకింపగ నేధన్యుడనైతిని బావా
యోదయానిధీ! నిన్నెదిరింపగ నూహాగల్గియున్నదిదేవ॥
వాసు—అర్జునా! గర్వాంధకారము నీకన్నులం గప్పుట నిట్లనుచుంటి వి. నన్ను గెల్వగలవా?

అర్జు— దేవా! జయాపజయము లెవరు స్థిరపఱచగలరు

1 తే॥ పోరునసిను నేగెలిచినట్లయిన జారగొందుఘనతరకీర్తి॥
వీరస్వర్గమైనగో దునికిలో జారిన సాగహ్మాదయువతీ

వాసు— ఓకృతఘ్నుడా! నివాపద్బాంధవుండవని నమ్మి నిమాలమ్మైన గౌరవులతో నిష్కారణవైరము దెచ్చుకొంటి నీవింత చాడవని యెఱింగిన నే జాగరూకతగ నుందును.

అర్జు— దేవా! మించిపోలేదు జాగరితగ నుండ దలచుకొన్న నుండ వచ్చును.

వాసు— మూర్ఖుడా! నిమూర్ఖనయాప్రసంగము లావలగట్టిపెట్టుము నీవు నాకు బాంధవుడవుగావు, నీముఖముజూడ మగిలె మొదవు నా వలకుం బొమ్ము (అని గాళ్ళదన్ను)

అర్జు— సీ॥ వసుధలో బలిచక్రవర్తి యింటను, తలమీద నెద్దానిదాల్చినారో। జనకాఖ్యరాజులు దనయుల పెండ్లిచేసినవేళ నెద్దాని గడిగినారో। తమపెండ్లివేళ సీతారమాకాంతలు కడగంట నెద్దాని గాంచినారో। యుధిష్ఠిరపత్ని పియద్దని లెద్దాని, సంభక్తిమున గీతిఁ సింపినారో

గీ॥ అట్టినీమృదుపాదాబ్జ మనులచరితె
రాతిగ నీనున్న నాశరీరమునకంటె
నవనయుండును గాన్పన నాకొసంగు
మొత్తెదను నేను శ్రీరమాచిత్తలోల॥

వాసు— ఒరిమూర్ఖుడా! రోషలజ్జావిరాక్రినమహీనుండవై పాద మొత్తెద నిమ్మంటివి ఇదియా నీపౌరుషము.

నాటకురంజ — రూపకము

వాసు— నామొకటుసల్లలేవు నర। నాయ కాధమాపో ॥నా॥
కాయజాదివనుకొంటివో । కానుకాను పోపో ॥నా॥

అర్జు— నీపనంగినెంత నవ।నీతి తస్కరాపోపో ॥నీ॥
ఆవులగాయుటగా దల।యాడుదాని జంపుటగాదు ॥నీ॥

వాసు—నగమాతుదియగు పాకారిడాసంగిన యస్త్రములనన్ని
పగవహించి రాబోకు! బవరమునకు పో పో॥ నా॥

అర్జు—నగమాతుని యనుచు పాకారినగుచుండంగ నీవు పూర్ణ
ముగ స్త్రీరూపుడవైన వృత్తాంతము జరిగిన సంగతు లె
ల్ల గనుంగొనగ నేల నిమ్మతిని నెరుగుగా నీవుం
డగ నరకాసురుడని సన్నుతింటివి రాబోలు॥ ని॥

వాసు—అటులనుకొనకేను సభ్య! కుటిలాలక లోకలోల్వ
మిటమిటజూచుచు నూరకుండుట యనుకొంటిగాని॥ నా॥

అర్జు—న్యాయమునకు నొకింబడి। యుంగు తెయుంటిమిగాని
మాయన్యాయానాంతము మానుగనిమిగను పోపో॥ ని॥

వాసు—ఇలకొండవవీరుల నాజులుధరించు తేను నా
నలుచేతులలోనీవు। నలిగుటకు తప్పించుకొనుము॥ నా॥

అర్జు—గోపికలను గాగలిని! గోప్యుల సంరక్షింప
నీపాణిచక్రమున్నన్ని ఫటికి వచ్చు నిష్ఫలమైన
నీపామిని రంగమన్నన। నిగింప లేవు గాలా
జీపాలా! గానమున్న। గాపాడుకొమ్ము పోపో॥ ని॥

వాసు—(కోపముతో) ఏమేమీ ఇష్టప్రాంతముర్యాముడవై వదరుచు
న్న నీశరీరము నిప్పుడే నాదీయచక్రమున కెరజేసెదగాచికొమ్ము

అర్జు—నీచక్రసమమగు గాండీవమున్నది.

వాసు—(నవ్వుచు) ఓయిమూర్ఖుడా! జంతువుల నంతపుచ్చు కిరాతుని
చందంబున విల్లుచేబూనిన మాత్రమ్మున నెవరికి భయముకలు
గును.

అర్జు—ఔను? నేగిరాతుడను. నీవు గారడీవిద్యలవాడవు. గనుక నే
గారడివానిచేతనుండు పెనమువంటి చక్రమునుబట్టి నీవును, హా
లికుని తెలుగున నాగలి మూపునవైచి తిరుగు మీయన్న బల
రాముడును వా నాకు వెఱపుగలిగించుదురా?

వాసు—దుష్టుడా! లోకపూజ్యుండగు నాసోదరునిదూరుచుంటివి నిజము

క. మానదు జూదంబాడుట
మానదు మా యన్న పిరికిమాటలు పార్థా
అర్జు— మానదు మదిరాపానము
మానదు మాయన్న పాపమార్గము కృష్ణా॥

వ. చిరసహవాసముజేసియు గర్వ పద్మసౌరభమును గ్రహింపజాల నట్లు చిరపరిచితుడవయ్యు నీవు మదీయ సోదరుల మైకమత్య మెరుంగవైతివి. మా కెన్నడు మీరు సాటిరారు.
వాసు—అర్జునా! నిజము. నిజము.

బేహాగ్ - ఆది

1 చాలుచాలుపోపో మీపసందు దెలిసెరా॥ చా॥
2 మాలనాడెద వా నన్ను దులువ ! మీరందరు నిలువ మోలగ మున జెలువవలువ ! లొలగన మీశౌర్యం బెటుబోయె॥ చా॥
3 కూడుగుడ్డ లేక బిచ్చమెత్తుట ! నాడువారిచే జీతాల్బతుకుట వేషకజెడియడవులబడిదుంపల ! నూడబెరికిపండులగతిమెక్కుట పాడిదప్పిపాలిత బాలాజీ ! పాదంబులపై నొఱగుట మీసై గోనులేవ్వరొక్కొ దాసిగూనుట! జూడగమీకేతగునెవరికగు॥ చా॥

అర్జు—దేవా! నీవనునది నిజము.
సీ. ఇతరులదరి బిచ్చమెత్తియుంటిమిగాని, చెనటి రక్కసుని యాచింపలేదు! అన్నము లేకున్న నట్టెయుంటిమిగాని, కోరియుచ్ఛిష్టంబు గుడువలేదు! మగువలు పొమ్మన్న మఱలియుంటిమిగాని, తెఱవ కాల్గాపుల దినుట లేదు! బట్టలేమిని నేల బవళించితిమిగాని, సతులచీరెలుగొని చనుటలేదు ! దుంపలదిని పొట్ట నింపుకొంటిమిగాని, పందిచేష్టలు మాకుబట్టలేదు ! కారుకానలలోన గనునించితిమిగాని, యింతికై మెలుగత్తి యేడ్వలేదు ! దైవపాదములనుత్త దలకొంటిమిగాని, నిరుపేదపాదముల్ నిమురలేదు ! జననియానతి ద్రోయ జాలమైతిమి గాని, తల్లికుత్తుకబట్టి తఱుగలేదు.

గీ. కూపమందున మను మీనకూర్మములకు
కానదిరుగాకు పంది సింగంబులకును
చులుకనై యుండ పట్టణంబులవసించు
నరులు నిందించు ట్రబమౌ నందతనయ॥

వాసు—ఓయివివేకీ! నేనొనర్చిన యుపకారము లన్నియు నీద్వేషబుద్ధి చేత నపకారము లెట్లయ్యెనో నాలీలలు నీకు దుర్నయములట్ల దోచినవి. వేయేల నాయెడ నీకు నవతలంపు కలదా? లేదా?

అర్జు—వినుడను.

సు—అర్జునా! ఇదిగో నాప్రతినవినుము

గీ॥ నేను సర్వలోక నిర్మాణపాల
యము లొనర్చు నిత్యుండ నైనదేని
నాసుదర్శనమ్ము నగివైరి నందనా
నిన్ను ఖండించు నేమునాను॥

అర్జు—మాధవా! నాప్రతిన వినుము.

గీ॥ ఉత్తమస్త్రీకి జనియించియుంటినేని
న్యాయముకలుసతమ్ముండనైతినేని
నీపదమ్ములనమ్మితినేని నేడు
విముద మొనరించు నా యంబకములు శౌరి॥

వాసు—అర్జునా! నిపటి సరి.

అర్జు—మాధవా! కడతేరితివి. (అని పాశుపతాస్త్రంబర్జునుండును హరి చక్రంబును బట్టుకొని యొకరిమీద నొకరు ప్రయోగించు సమయమ్మున)

సీ॥ నల్లకలువతోడ తెల్లతమ్మియుతోడ, వెల్లెనగౌతోడ జాబిల్లితోడ
మూడుకన్నులతోడ ముమ్మొనవాల్తోడ, బులితోలుతోడ విభూతితోడ
గండ్రగొడ్డలితోడ గట్టుపట్టుపుతోడ బసిలేడితోడ మిన్వాకతో

ద॥ చిలువసొమ్ములవాఁడ నలువప్రియువాఁడ, మలవింటివాఁడ విం
జెడలవాఁడ

గీ॥ పుప్పాలసుదిండ్ల జూపిన గొప్పవాఁడు
దక్షముఖనాశి త్రిదైత్యులకులశత్రువు
వలిమలల్లుఁడు నేఁడు వచ్చెనాకు
కత్తి కరవేల్పులకుఁగల కయ్యముడుప॥

శంక — అర్జునా! ఆగుమాగుము. శ్రీకృష్ణా! శాంతింపుము.

వాసు — మహాదేవా! గయ పార్థుల తప్పులు సహింపదగినవి కావు.
విడువుము.

అర్జు — భూతపతీ! తప్పంతయు కృష్ణునిదే

శంక — నందనందనా!

తో॥ ధరణిమీఁద జూచిన స్వగతుఁడు టరయఁగ నెంచుటకు దుసితప్పు
నిరపరాధి యగు బ్రాహ్మణు జేయుట నృపునికిది రెండవతప్పు
కాలకిరీటి రెండిటనుఁ గయుకుఁడా సభ నెంచుట యా మూఁడవతప్పు
కలహామేల మున్వ్యారి లోఁబడి కానిపని చేయుట యొప్పు॥

వాసు — మహాదేవా! నాశ్రితుని భంగించకుము. (అని చనును)

శంక — బేహాగ్ — రూపకము.

1 ఎంతటి సంగనాచితనమో యిందిరారమణా!
ధృతమందరధరా॥ యె॥

2 కంతుజనకా! అంతయు నీవై గర్వంబు దెలియ
నివారింగితి మేలగా॥ వె॥

3 మూఁడవజన్మమున నెట్టి । మూర్తివైతివో
నాఁడారవభవమున గల। సడత జ్ఞప్తికి దెచ్చుకొమ్ము లెమ్ము

4 ఇట్టియెట్లు లెన్నెనిమ్మెన బెట్టవచ్చును
పట్టుదలమాని కౌంతేయుల జేపట్టి రక్షింపుము । కినుక నెట్టి

ప్రతిన నావలగట్టి గయుని విడిచిపెట్టి సత్కీర్తి। చేపట్టుము
పాలితబాలాజీ॥

వ॥ మరియు నీసుదర్శనమే గద పాండవుల గాపాడునది.

అర్జు—శంకరా! నా ప్రతిన వ్యర్థమాగునని చింత (అని చెనువ)

శంక—పార్థా! వినుము తెలుపించెదను దా యజ్ఞమాలోచింపుము

వాసు— గౌరీమనోహరి—ఆది.

1 నిజముగ చెల్పెదవినుమా॥ ని॥
2 భుజగాలంకార। వృజిన విదూర॥ ని॥
3 గయుని భక్తుని। గనుక నతని న
రయుటకై కోటి ప్రతిన జేసిరి॥ ని॥
4 ఆ సమర్థులు పాండవులు నాసఖా। యామున భాసిల్లిరిపి చెడువా
డుక వసుధలోన గలదని శిరమునటకు। నీపికీ తెలుపగుస పా
లిత బాలాజీ॥ నిజ॥

గయు—అన్నయ్యా బ్రతికితిని (ధర్మరాజునకజూచి)

గీ॥ నగధరున కాత్మబంధులగుట వలన
అభయమిచ్చెను మాతమ్ముడర్జునుండు
మిమ్ముకతమున నన్ను రక్షించె శౌరి
సత్కృతార్థుడనైతి సునీతిచరిత॥

ధర్మ—గయుడా! భగవానుండగు కృష్ణుండుండగాని మాప్రజ్ఞగాదు.

శంక—నిజము నిజము ధర్మాత్మజా! నీకు కావలసిన వరము లడుగుము.

ధర్మ— హిం॥ ఝం డీ—ఆ.

1 శమన వినుత రిపుదమన వృష గమన॥ శ॥
2 అమర వందిత పద। హిమ నగజారమణా॥ శ॥
3 రజత కుధర శృంగనిలయా। ఫణివలయా
నిజభక్తహృదయ నీరజదళ ఛాయాప్రియ
రజనీకర శేఖర కరుణాకర। గజచర్మ వసన గంగాధర సాధుజ
నపరిపాలకా। నానుస్కృతులు గొను బాలాజీదాసావన॥ శ॥

వా॥ మహాదేవా! అన్నికోరికలు సిద్ధించినవి యేలయన

సీ. ఎద్దునెక్కినవానియెద్దుజెక్కినవాని, నల్లకుత్తుకవాని నల్లవాని
కొండకత్తినవాని కొండనెత్తినవాని, మాయనేలినవాని మాయకాని
పాముదాల్చినవాని పాము బోల్చినవాని, నేలతేర్గలవాని నేలమగని
చిచ్చుచేగొనువాని చిచ్చులోగొనువాని, కాముని దారుని కామగురుని

గీ. గజదనుజగర్వభంజకు గజవరదుని
గగనమే సిగగలవాని గగనపుమేని
నొక్కచోటను మీకునొక్కమారు
కన్నులారంగ జూచుభాగ్యంబుగల్గె.

శంక—పాండవాగ్రజా! చాలసంతసించితి.

ఉ. వేడుకనుండ నీవు తలపెట్టిన కార్యములెల్లదీర్చి నై
దోడుగ నుండి సత్కరుణ నీవును గృష్ణుడు గాచుచుండ బె
క్కేడు లనుంగు దమ్ములు మహీజనముల్ నినుగొల్వధర్మజా
పాడియుపంటయుంగలిగి భాగ్యములందూగు చుండుమా॥

వాసు—తథాస్తు తథాస్తు.

ఆనందభైరవి—ఆది.

1 మంగళహారతిగైకొనుము రమాధవా। యాదవాన్వయజా॥జయ॥
2 రంగా। పక్షిరాడ్తురంగా। పాలితమాతంగ విదారితకలుషని
చయ॥జయ॥ మంగ॥
3 సారసదళనయన సుకుమార జలధిశయన
ఘోరదనుజవిదార పారావారగంభీర। కరుణాపరిపాలితగయ॥జయ॥
4 ఘన పాండవపక్ష రిపుజన గజహర్యక్ష
సనాతనా। నినువినాదిక్కెవ్వరున్నారు। నివసిత బాలాజీహృ
దయ॥జయ॥

సంపూర్ణము.

శ్రీ సీతారామాంజనేయ కంపెని వారిచే తయారుచేయబడిన

సుప్రసిద్ధౌషధములు.

చెవిపోటుకు భస్మం:— గురిగింజంత భస్మం చెవిలో వేసి నిమ్మకాయరసం పిండవలయును. చీముకారుట పోటుమానును 0-8-0

సకలజ్వరసంహారిణి:— చంటిబిడ్డలకు చనుబాలతోనున్న పెద్దలకు కొంచెము మిరియాలు తాళిశపత్రి రసముతో యివ్వవలయును 0-5-0.

సుఖభేదిమాత్రలు:— పెద్దవారికి అల్లపురసముతో ఎన్నిమాత్రలు పుచ్చుకుంటే అన్ని విరేచనములు అగును 0-4-0.

కస్తూరిమాత్రలు:— చంటిబిడ్డలకు, గర్భిణి స్త్రీలకు జ్వరములకు సంజీవివంటిది 0-8-0.

నోటిపూతభస్మం:— దీనిని వెన్నతో కలిపి నోటిలో పూయవలయును 0-8-0.

శిరోభారనివారిణితైలము:— ఈతైలము రోజుకు రెండుసార్లు తలకు మర్దించి మూడు రోజులకు ఒకసారి అభ్యంగనము చేయవలయును. దీనివలన, కన్నులలోనుండు వుడుకునివర్తించి చల్లదనము కలుగజేయును 0-8-0.

వాతనొప్పులకుతైలము:— దీనిని వాతనొప్పులకు, కీళ్ళనొప్పులకు, రోజు మర్దింపవలయును 0-8-0.

మాదీఫలరసాయనం:— దీనివలన, గుండెలలోమంట, పైత్యము, అజీర్ణము, పైత్యవుడుకు, మొదలగు వ్యాధులు నివారణమగును 0 8-0.

రోమనాశని:— సీసా 1కి 0-4-0.

అజీర్ణమాత్రలు:— చిన్నపిల్లలకు రెండుమాత్రలు చనుబాలతో వేసిన వాతమును అజీర్ణమును హరించును 0-4-0.

శిరోభారనివారిణి:— సీసా 1కి 0-2-0.

శూలనివారిణిభస్మం:— కొంచెము భస్మం నీళ్ళలోవేసి నాలుగుబొట్లు శంకద్రావకము వేసి పుచ్చుకోవలెను 0-6-0

శ్రీభైరవిమాత్రలు :— యివి రెండుమాత్రలు వుదయము సాయంకాలము, అల్లపురసముతో పుచ్చుకున్నయెడల సమస్తఅజీర్ణములు, జ్వరములు హరించును. 0-4-0.

బాలసంజీవిమాత్రలు:— యివి రెండు నెలలు మొదలు సంవత్సరము వరకు బిడ్డలకు చనుబాలతో పూటకు రెండుమాత్రలు వేయవలయును 0 4-0.

దగ్గుచూర్ణము:— చంటిబిడ్డలకు చనుబాలతోనున్న పెద్దవాండ్లకు తేనెతోనున్న వాడిన అన్నిదగ్గులు హరించును 0-6-0

జంతుహారి:— కడుపులో ఏలికపాములు నులిపురుగులు వున్నయెడల, నేలవేము తాళిశపత్రి రసముతో యివ్వవలయును 0-5-0

గ్రహణిమాత్రలు:— గసగసాల రసముతో గాని, బియ్యపుకడుగుతో గాని జాముకు ఒకమాత్ర పుచ్చుకొనిన, నెత్తురుబంక, జిగట, నీళ్ళవిరేచనములు మానును 0-6-0.

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి బి. బాలాజీదాసు అండు కో॥ అని వ్రాసిన నమ్మును.

1	కుశలవ విజయం	రు. 0-8-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక పునర్గమన	0-8-0
5	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాసిరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కృష్ణానందదాయిని పద్యములు	0-6-0
14	హరికథతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2 భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సాంఖ్యాయన అ[illegible]శాస్త్రులవారి విరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి విరచితము	0-4-0
20	వసంతయామినిస్వప్నము (నాటకము) డిటో	0-12-0

10437